

# చిన్నదాని ఆశ

శ్రీవాణీ సత్య

సన్నాయి మేళం, పట్టుచీరల రెపరెపలు, మల్లెల రోజాల కనకాంబరాల ముచ్చట్లు, పన్నీరు చిలకరించతాలు, తాంబూలాలు ఆట పట్టింపులు, పంక్తి భోజనాలు ఒక్కటేమిటి ? ఎన్నిసందళ్ళో! పెళ్ళంటే! అందుకే పెళ్ళంటే చాలు ఎగిరి గంతేసి బంధువు లందరి పెళ్ళిళ్ళకు అమ్మతోనో, అమ్మమ్మతోనో స్కూలెగ్గొట్టి మరీ హాజరయ్యేది వాసంతి.

ఎవరిదో పెళ్ళయితేనే ఇంత బావుంటుందే, ఇక తనే పెళ్ళి చేసుకుంటే ఎంత బావుంటుందో అనిపించేది ఆ పసి మనసుకు. పెళ్ళి కూతురికిచ్చే ఇంపార్టెన్స్ చూసి నపుడు ఆ ఆశ ఇంకాస్త బలీయమయ్యేది.

పెళ్ళంటే అర్థం తెలియని ఆ వయసులోని భావాలు పెళ్ళికర్థం తెలిసొచ్చాక సిగ్గుతో ముడిపడ్డాయేగాని మారలేదు. తన పెళ్ళి కూడా అలా రంగ రంగ వైభో గంగా జరగాలని పైకనకపోయినా మనసులో అనుకు నేది.

వాసంతి వయసు కొచ్చేసరికి ఇంటి పరిస్థితుల్లో చాలా మార్పువచ్చింది. వాసంతి నాన్నగారు రాజా రాయ్ రిటైర్ అయ్యారు. అక్కలిద్దరికి పెళ్ళిళ్ళ య్యాయి.

రిటైరయినపుడు వచ్చిన డబ్బుతో రెండో కూతురి పెళ్ళికయిన అప్పులు తీర్చగా ఇంకాస్త డబ్బు మిగిలింది. ఆ డబ్బులకు మరికొంత చేర్చి వాసంతి పెళ్ళి చేయాలని రాజారాయ్ ఆ వయసులో మళ్ళీ ఓ ప్రైవేట్ పనికి కుదిరాడు. వాసంతి కూడా ఓ ప్రైవేట్ జాబ్‌లో సెటిలయ్యింది. ఓ రెండేళ్ళు గడిచాయి. అంతా ఇంతా చేర్చిన డబ్బుతో వాసంతి పెళ్ళి జరి పిస్తే పెద్ద బరువు దించుకున్నట్లవుతుందని సంబం ధాలు చూడసాగాడు రాజారాయ్.



ఫలానా చిత్రంలో మీరెందుకు నటించన న్నారు?"

అడిగాడు విలేఖరి ఆ సినీ నటిని.

"లేకుంటే — చీర కట్టుకొని నటించమం టాడా? నా కెంత అవమానం?" చెప్పిందా నటి.

—కలపర్తి సత్యం, ఏలూరు

వాసంతి అతిలోకసుందరి కాకపోయినా అందమైన దనే చెప్పుకోవాలి. ఆమె మొహంలో అందంకంటె అమాయకత్వమే ఎక్కువగా ఆకర్షించే అంశం. ముగ్ధంగా వుంటే ఆ మోముని ఒకసారి చూస్తే మరలా చూడాలన్పించేది. కళ్ళతో పలకరించడం, నవ్వడం ఆమె అదనపు ఆస్తులు. వాసంతిని చూసిన వరులం దరూ అమ్మాయి నచ్చిందన్నా ఇతర కారణాలవల్ల పెళ్ళి సంబంధాలు తప్పిపోయేవి.

ఒకరు కట్నం ఎక్కువ కావాలంటే ఒకరు పెళ్ళి ఘనంగా జరపాలంటే, ఇంకొకరు అమ్మాయికి గవర్న మెంట్ ఉద్యోగం కావాలంటే మరొకరు ఫారిన్ ఛాన్స్ అడిగితే — ఇలా సంబంధాలు వరుసగా కదులుతు న్నాయి.

చివరికి ఓ సంబంధం కుదిరింది. అబ్బాయి కూడా మధ్య తరగతికి చెందినవాడు. మంచి ఆదర్శాలున్న వాడవడంతో కట్నాలు లాంఛనాలు అని మామగారిని పీడించక పెళ్ళికొప్పుకున్నాడు. వాసంతికి కూడా అబ్బాయి నచ్చాడు. నల్లగా వున్నా మంచి కళగల మొహం — 'నీ కళ్ళు పలకరిస్తాయి, నవ్వుతాయి, నా కళ్ళో — సరాసరి నీ మనసునే స్పర్శిస్తాయి' అలాంటి కళ్ళు అబ్బాయివి. అంచేతనే పెళ్ళి చూపులప్పుడు సూటిగా చూడబోయి ఒళ్ళు ఝల్లుమనడంతో సిగ్గుతో కళ్ళు తప్పేసుకుంది వాసంతి.

పెళ్ళి పీటల మీద సిగ్గు దొంతర్లలో, మధు పర్కా లతో, బుగ్గమీద బొట్టుతో, నుదుటిన కల్యాణ తిలకంతో, పూలజడతో, పరాచికాల మధ్య తననూహించుకున్న వాసంతికి తన పక్కగా కూచునే శోభనాద్రి గుర్తొచ్చి ఒళ్ళు పులకరించింది.

పెళ్ళి రోజు వచ్చింది. పెళ్ళి జరిగింది. ఎన్నో ఆశ

# జీవిత విధానాన్నే మార్చేసిన

పూర్వం కాగితం కనిపెట్టకముందు తాటి ఆకుల మీద ఘంటంతో రాసేవారు. ప్రాచీన కవుల, రచయితల రచనలు మనకు ఈనాటికీ తాటిఆకుల వ్రాతప్రతుల రూపంలో కొన్ని లభ్యమవుతున్నాయి. ఆ తరువాత సుమారు 2000 సంవత్సరాల క్రితం మనకు ఈనాడు తెలిసిన కాగితం వంటి కాగితం తయారుచేయడం మొదలు పెట్టాక క్రమంగా దానిమీద సిరాతో పక్షి ఈక లతో రాసేవారు. కొంతకాలానికి సిరాబుడ్డి, మామూలు పాళీలు అమర్చిన కలాలు వాడడం మొదలుపెట్టారు. ఫౌంటెన్ పెన్‌లు వచ్చాక కూడా అవి ఏ కొద్దిమంది ధనికులో, బాగా చదువుకున్నవారో, ఉన్నత పదవులు నిర్వహించే వారు మాత్రమే వాడేవారు. మిగిలిన సామాన్య ప్రజానీకం కలం, సిరా బుడ్డి వాడేవారు. సిరాలో మళ్ళీ అనేక రకా లుండేవి. సిరాబిళ్ళలు, పౌడర్లు అమ్మేవారు. అవి కొనుక్కుని వాటిలో నీళ్లు కలిపి ఎవరికి వారే సిరా తయారుచేసుకుని మామూలు పాళీ కలంతో రాసేవారు. సుమారు 50—60 సంవత్సరాల క్రితం హైస్కూలు విద్యా ర్థులు స్కూలుకి సిరాబుడ్డి, కలం తీసుకెళ్లే వారు. పరీక్షలకు కూడా అవే వాడేవారు. రానురాను హైస్కూలు, కాలేజి విద్యార్థులు కూడా ఫౌంటెన్ పెన్‌లు వాడడం మొదలుపె




ట్టారు.

మనకు ఈనాడు సర్వసామాన్య వాడుక లోకి వచ్చిన బాల్‌పాయింట్ పెన్ మొదటిసా రిగా 50 సంవత్సరాల క్రితం అమెరికాలో 8.5 డాలర్లకు అమ్మారు. అప్పటి మారక విలువ ప్రకారం 30—40 రూపాయలు ఉండేది అనుకోవచ్చు. అమెరికన్ మార్కె ట్‌లో అది అవతరించిన మొదటి 24 గంటల్లో 10 వేల పెన్లు అమ్మారట. అడ్వర్టైజ్‌మెంట్ లలో అది నీళ్లలో కూడా రాస్తుందని అన్నా రట.

ఇక అప్పటినుంచి దానికి ప్రపంచం మొత్తంమీద తిరుగులేకుండా పోయింది. ఫౌంటెన్ పెన్ కూడా మూల పడిపోయే స్థితికి వచ్చింది. కొంతకాలం చెక్కులు, కొన్ని న్యాయస్థాన సంబంధమైన కాగి తాలు, ముఖ్యమైన దస్తావేజులు మొదలైనవి సంతకం పెట్టడానికి బాల్‌పాయింట్ పెన్ పనికి రాదనేవారు. ఇప్పుడవన్నీ పోయాయి. దేనికైనా బాల్‌పాయింట్ వాడ చ్చునంటున్నారు. నిజానికి మనం నిత్య జీవి తంలో అతి సామాన్యంగా వాడే పరికరా లలో బాల్‌పాయింట్ పెన్‌ది అగ్రస్థానం అంటే అతిశయోక్తి కాదు.

అసలు మొదట బాల్‌పాయింట్ పెన్ ఎవరు కనిపెట్టారు అనే దాన్ని గురించి ఇంకా భేదాభిప్రాయాలున్నాయి. 1888లో

లతో మరెన్నో కోరికలతో అందరూ ఎదురు చూసే మొదటి రాత్రి గదిలోపెద్ద ఆర్భాటమేమిలేదు. నీట్‌గా వున్న బెడ్. గ్లాసుడు పాలు బ్రాస్ బౌల్‌లో పళ్ళు. ఊదు వత్తుల నుండి వస్తున్న ఆహ్లాదకరమైన పరిమళం.

గదిలో కడుగుపెట్టిన వాసంతి చేయిని సున్నితంగా అందుకున్నాడు శోభనాద్రి. మంచమ్మీద భర్త పక్కగా కూచున్న వాసంతి కళ్ళు వున్నట్టుండి ఉప్పెన గోదావ రయ్యింది. సడన్‌గా ఏర్పడ్డ సన్నివేశానికి బిత్తరపో యాడు శోభనాద్రి. తనకు తెలిసినంత వరకు తనేమి తప్పుగా ప్రవర్తించలేదే !

వాసంతి మొహాన్ని అరచేతులతో పట్టివుంచి "ఎందుకిలా ? ఏం జరిగింది ?" అన్నాడు లాలనగా. వాసంతి అతి కష్టమ్మీద దుఃఖాన్ని కంట్రోల్ చేసుకుని విషయం వివరించింది. విన్నదే తడవు శోభనాద్రికి నవ్వొచ్చింది. చిన్నగా మొదలయిన అతడి నవ్వు గది గోడలను దాటింది. అలా ఒళ్ళుమరిచి నవ్వుతున్న శోభనాద్రికి క్షణంపాటు వింతగా చూసిన వెంటనే ఉక్రోషం ముంచుకొచ్చింది వాసంతికి.

"ఎందుకలా నవ్వుతున్నారు ? నా ఆశ మీకంతగా నవ్వు తెప్పిస్తోందా ? నవ్వండి బాగా నవ్వండి ! చిన్న వయసునుండి నాలో బలంగా పాతుకుపోయిన ఆ ఆశ లోతు మీకెలా తెలియాలి ?" అంది రోషంగా.



జీవిత బీమా చెయ్యడానికి మీరంతగా భయపడుతున్నారేం?"
అడిగాడు ఆఫీసరు.
"బీమా చేశాక మా ఆవిడ నన్ను ఎక్కువ కాలం బ్రతుకనివ్వదేమో సార్ !"
అన్నాడు ఉద్యోగి.
—సిరిసిల్లా రషీద్ (దోస్మల్)

జరిగిందింతే ! వాసంతి పెళ్ళి వాసంతి ఆశించిన ట్టుగా బాజా భజంత్రీల మధ్య జరగలేదు. గుళ్ళో దేవుడి సాక్షిగా, రిజిస్ట్రారు ఆఫీసులో సాక్షిసంతకాల మధ్య నిశ్శబ్దంగా జరిగిపోయింది. కారణం— శోభ నాద్రి మధ్య తరగతి వాడవడంతోను, సంప్రదాయపు పెళ్లు ఖర్చులపై సదావగాహన లేకపోవడంతోను, పెళ్లి తతంగానికయ్యే దుబారా ఖర్చుతో కొత్త సంసా రాన్ని ప్రారంభించాలన్న తలంపుతో అదే మాట మామగారి చెవిన వేసాడు. ఇద్దరి కూతుళ్ళ పెళ్ళి ఖర్చులతో తలపండిన రాజారామ్‌కు ఈ సూచన నచ్చ డంతో వాసంతి పెళ్లి అలా సింపుల్‌గా జరిగిపోయింది. వాసంతికి తన పెళ్ళి తన ఇష్టానికి విరుద్ధంగా జరగడం భరించలేని విషయమైనా, అమ్మాయి సహజమైన సిగ్గుతో నోరు విప్పలేకపోయింది. ఇపుడు ఇక ఆగలేక తన అన్ని ఏళ్ళ ఆశను మనిషి, మనసు ఒకటిగా కలిసే భర్తతో చెప్పుకుంది. కాని శోభనాద్రి అలా నవ్వేయ డంతో నిరాశ వేడిమికి కుమిలిన మనసు నిస్సహాయపు మంటల్లో మసయినట్టుగా ఫీలయ్యింది.

కాసేపటికి తేరుకున్న శోభనాద్రి వాసంతి కోణంలో ఆ విషయంగా ఆలోచించాడు. ఆ చిన్నీ ఆశలో ఎంత బలముందో, అది నెరవేరనందువల్ల ఆ బాధ తీవ్రత ఎలాంటిదో తెలిసి రావడంతో— "ఈ మాట ముందే చెప్పి వుంటే పిచ్చీ" ! అని తడిసిన ఆల్చిప్పల్లాంటి ఆ కళ్ళని ముద్దుకరవసంతో మెత్తగా అద్దాడు.

ఆ ఆర్ద్రతకు వాసంతి కరిగినీరయ్యింది. తనపై భర్త కున్న ప్రేమ, తన నిరాశకు అతడి ఓదార్పు ఆ ముద్దులో కనిపించింది. భర్త కౌగిలిలో అణువు అణు వుగా కరిగిపోతున్న వాసంతి నెరవేరని తన ఆశని కూడా నెమ్మదిగా కరగించసాగింది.

○

# బాల్‌పాయింట్ పెన్

జాన్ ఎల్. లౌడ్ అనే అమెరికన్ ఐదు బాల్స్ గల పెన్ తయారుచేస్తే సిరా సాఫీగా ప్రవ హిస్తుందనే భావాన్ని అభివృద్ధి చేశాడు. కాని అటువంటి పెన్ను తయారుచేయడం జరగలేదు.

1938లో హంగేరియన్ పత్రికా రచయిత లాడిస్లావ్స్ బిరోకి అదే రకం భావం వచ్చింది. బిరో కూతురు ఒక రోజు స్కూలునుంచి ఇంటికి వచ్చి తన తోటి విద్యా ర్థులు తన జుట్టు సిరా బుడ్డిలో ముంచారని గోల పెట్టిందట. అప్పుడు బిరో పక్షి ఈక పెన్నులను మెరుగుపరచడానికి తాను ఏదో ఒకటి కనిపెడతానని వాగ్దానం చేశాడట. 1940లో బిరో అర్జెంటీనాకు వలసపో యాడు.




జూన్ 1943లో బిరో మొట్టమొదటి సారిగా బాల్‌పాయింట్ పెన్‌కి పేటెంట్ తీసు కున్నాడు. 1944లో మొదటిసారిగా బాల్‌పె న్‌లు అర్జెంటీనాలో కొద్ది సంఖ్యలో అమ్మకా నికి వచ్చాయి. బిరో తరవాత తొందరపడి తన పేటెంట్‌ను బరన్‌రిచ్ అనే ఫ్రెంచి దేశ స్తుడికి అమ్మేశాడు. కొంచెం ఆగి ఉంటే బిరో అనేక మిలియన్‌లకు అధిపతి అయి ఉండే వాడు.

బ్రెమెన్ అనే జర్మన్ నగరానికి చెందిన హాన్స్—జార్జ్‌ష్రీవర్—అబైన్ అనే ఆయన దగ్గర ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సంఖ్యలో — 35,000 బాల్‌పెన్‌లు ఉన్నాయి. ఇటీవల జెనీవాలో జరిగిన ఇన్‌వెన్షన్ ఫెయిర్‌లో ఆయన వాటిని ప్రదర్శించాడు. వీటిలో అతి చిన్నది 3.2 సెం.మీ. అతి పెద్దది 1.26 మీ. పొడవు ఉన్నాయి. వీటిలో చాలా విచిత్రమై నవి ఉన్నాయి. ఒకదాంట్లో రేడియో అమర్చి ఉంది. మరొకటి సిగరెట్ లైటర్‌గా పని చేస్తుంది. ఒకటి థర్మామీటర్‌గా కూడా ఉపయోగపడుతుంది. మరొకటి టూత్‌బ్రష్. పాపలు వాడే బాల్‌పెన్నులు కొన్ని. పువ్వులు, అరటిపళ్లి, డాన్సర్ల ఆకారాలలో ఉండే బాల్‌పెన్నులు కూడా ఉన్నాయి.

ఇక ఖరీదు మాటకొస్తే 50 పైసలు మొదలు ఎంతైనా ఖరీదు చేసే మోడల్స్ వరకు అన్నీ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో ఎన్నో బాల్‌పాయింట్ పెన్నులు వాడి ఉంటారు. మనం ఏదైనా పనిమీద వెళ్లినప్పుడు పెన్ను మరచిపో యినా ప్రమాదం లేదు. రోడ్డు పక్కన 50 పైసలకి ఒక పెన్ను కొనుక్కుంటే పని గడచి పోతుంది. పెన్సిల్ కన్న తక్కువ ఖరీదు.

— ఆర్.ఎల్.